ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 08.11.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి 19 వ తేదీ వరకు జరుగుతాయి..

2. తెలంగాణా చరిత్రలో మునుపెన్నడూ లేని స్థాయిలో రోడ్డు మౌలిక సదుపాయాల అభివృద్ధికి 60,799 కోట్ల రూపాయల బృహత్ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది.

3. రాష్ట్రంలో ప్రభుత్వం పట్ల ప్రజల అసంతృప్తి నుంచి దృష్టి మళ్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీ మీద ప్రధానమంత్రి మీద , తమ పార్టీ నాయకుల మీద అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు విమర్శించారు

4. భారత ఆస్ట్రేలియా మధ్య చివరి టి20 మ్యాచ్ ను ఈరోజు Brisbane లో వర్షం కారణంగా రద్దు చేయడంతో భారత్కు ఈ series సిరీస్ లో రెండు ఒకటి తేడాతో విజయం లభించింది.

PARLIAMENT

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలు డిసెంబర్ 19వ తేదీవరకు కొనసాగుతాయి. శీతాకాల సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపారని.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ రోజు ప్రకటించారు. కాగా, దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ.. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే.. నిర్మాణాత్మక, అర్థవంతమైన సెషన్లు నిర్వహించేందుకు ప్రభుత్వం ఎదురుచూస్తున్నట్లు సామాజిక మాధ్యమ పోస్టులో రిజిజు పేర్కొన్నారు.

NSD

ROAD

తెలంగాణ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో రోడ్డు మౌలిక సదుపాయాలను 60, 799 కోట్ల రూపాయతో అభివృద్ధి చేసే భారీ ప్రణాళికకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మల్టి నేషనల్ సంస్థలు, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ ప్రణాళికను రూపొందించారు. ఈ ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ నుంచి విజయవాడ

జాతీయ రహదారిని 10,400 కోట్ల రూపాయలతో 8 వరుసలుగా విస్తరించనున్నారు. తెలంగాణ రవాణా ఆర్థికాభివృద్ధి ప్రయాణంలో పరివర్ణాత్మక మార్పు తీసుకొచ్చే.. రీజనల్ రింగ్ రోడ్డును రూ. 36 వేల కోట్లతో నిర్మించనున్నారు. హ్యాబ్రిడ్ అన్యుమిటి మోడల్ కింద గ్రామాల్లోని రోడ్లను అభివృద్ధి చేసేందుకు 11 ,399 కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

DESK

కిషన్ రెడ్డి

భారతీయ జనతా పార్టీ మీద ప్రధానమంత్రి మీద అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి ఈరోజు విమర్శించారు. హైదరాబాద్ నాంపల్లిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడిపోతుందన్న భయంతో ముఖ్యమంత్రి బాధ్యతారహితంగా ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు ఎన్నికల ముందు చేసిన వాగ్దానాల గురించి ఒక్క మాట కూడా మాట్లాడని రేవంత్ రెడ్డి రెండు నెలల్లో ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయడానికి కుండా విఫలమయ్యారని ఆరోపించారు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేస్తూ కిషన్ రెడ్డి ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు పైన దృష్టి సారించారు . కాంగ్రెస్ టిఆర్ఎస్

కుమ్మక్కయ్యాయని ఫోన్ టాపింగ్ కేస్ విద్యుత్తు కొనుగోలు కేసుతో సహా ప్రధాని కేసులపై దర్యాప్తు పడడం చూస్తే ఈ బంధం ఏమిటో స్పష్టం అవుతుందని విమర్శించారు.

DESK

రేవంత్-జన్మదినం:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ రెడ్డికి భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షును ప్రసాదించాలని ప్రధానమంత్రి ఆకాంక్షించారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ ఆయకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ , హిమాచల్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖ్కు.. రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని చెప్తూ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

-డెస్క్

ఉపఎన్నిక-సెలవు:

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ రోజు నవంబర్ 11న నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేటు కార్యాలయాలు , సంస్థలు, పాఠశాలలకు సెలవు మంజూరు చేస్తున్నట్లు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన ఒక ప్రకటనలో తెలిపారు.

కాగా, పోలింగ్‌కు ఒక రోజు ముందు , అంటే నవంబర్ 10వ తేదీన , కేవలం పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసిన పాఠశాలలు , కార్యాలయాలకు మాత్రమే సెలవు వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సెలవు దినాల్లో పనిచేసే అర్హులైన ఉద్యోగులకు జీతంతో కూడిన సెలవు మంజూరు చేయాలని ఆయా ప్రభుత్వ , ప్రైవేటు యాజమాన్యాలను కలెక్టర్ ఆదేశించారు.

-డెస్క్

KARIMNAGAR:

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన రైతు వంగల వెంకట్ రెడ్డికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ రైతు అవార్డు దక్కింది. గడిచిన 35 సంవత్సరాలుగా వరి మొక్కజొన్న వంగడాలను పండించిన వెంకట్ రెడ్డి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించికుని వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధించడమే కాకుండా తోటి రైతులకు సహాయ సహకారాలు అందిస్తూ అదిక దిగుబడులు పొందెల చర్యలు తీసుకున్నారు. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని వెంకట్ రెడ్డి అకాశావాణి ప్రతినిధికి తెలిపారు.

BITE

PTC KARIMNAGAR

SOUND BITE MULUGU:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంపూర్ణత అభియాన్ పథకం ఆస్పిరేషనల్ బ్లాక్ గా ఎన్నికయిన ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం లో జరిగిన అభివృద్ధి పనులను నిన్న పరిశీలించిన కేంద్ర ప్రభారి అధికారి అన్వేష కుమార్, ఈ రోజు జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ తో కలిసి అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

PTC MULUGU

BAN ORDERS

జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గంలో ఉప ఎన్నిక ప్రచారం ముగిసే సందర్భంగా 48 గంటల పాటు ఎటువంటి ప్రచారం నిర్వహించాలని హైదరాబాద్ పోలీసులు నిషేధాజ్ఞ విధించారు. జెండాలు ఉండి లేకుండా కర్రలు లాఠీలు తుపాకులు ఆయుధాలుగా ఉపయోగించే ఇంకే ఇతర వస్తువులను తీసుకుని వెళ్లరాదని ఊరేగింపులు సమావేశాలు నిర్వహించరాదని పోలీసులు నిర్దేశించారు.

DESK

URBUN CONCLAVE:

వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో పట్టణీకరణ కీలకమని కేంద్ర గృహనిర్మాణ పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ అన్నారు. దేశ పట్టణాభివృద్ధి, పౌరుల కేంద్రీకృతంగా, సమ్మేళిత, సుస్థిరంగా ఉండాలని మంత్రి చెప్పారు.న్యూఢిల్లీలో ఈరోజు

ప్రారంభమైన నేషనల్ అర్బన్ కాంక్లేవ్ ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో పట్టణ పెట్టుబడులు వేగంగా పెరిగాయని చెప్తూ మంత్రి.. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నగరాలు నిర్మించాలనే ప్రభుత్వ నిబద్ధతకు ఇది ప్రతిఫలిస్తుందని మనోహర్ లాల్ పేర్కొన్నారు.

BITE

ఈ సందర్భంగా మంత్రి అమృత అంతం జల్ హీ జీవన్, రాష్ట్రాల్లో పట్టణ , స్థానిక సంస్థల సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే డంప్ సైట్ రెమెడియేషన్ అక్సిలేటర్ ప్రోగ్రామ్ అండ్ నాలెడ్జ్ మెనేజ్ మెంట్ యూనిట్ (KMU) వంటి పలు కార్యక్రమాలను కూడా ప్రారంభించారు.

DESK

AWARD

సికింద్రాబాద్లోని మిలిటరీ కాలేజ్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ మెకానికల్ ఇంజనీరింగ్ లో ఈరోజు టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ ఆఫీ సర్ క్యాడెట్లకు పురస్కార ప్రధాన ఉత్సవం ఈరోజు జరిగింది రాయల్ బుటాన్ ఆర్మీకి చెందిన ఇద్దరు క్యారెట్లతో సహా మొత్తం 23 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. Mceme కమాండెంట్ eme కమాండెంట్ లెఫ్ట్ నెంట్ జనరల్ నీరజ్ వర్షినే విద్యా క్రీడలు సైనిక శిక్షణలో అత్యుత్తమ ప్రతిభకు గానూ పతకాలతో సత్కరించారు.

DESK

CRICKET

భారత ఆస్ట్రేలియా మధ్య చివరి టి 20 మ్యాచ్ ను ఈరోజు బ్రెస్మెన్ లో వర్షం కారణంగా రద్దు చేయడంతో భారత్కు ఈ సిరీస్ లో రెండు ఒకటి తేడాతో విజయం లభించింది ఆట నిలిచిపోయే సమయానికి భారత్ క్రికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది శుభ మాన్ 29 అభిషేకం శర్మ 23 పరుగులతో వాడుతున్నారు అభిషేక్ను ప్లేయర్ ఆఫ్ ది సీరియస్ గా ప్రకటించారు దీంతో ఆస్ట్రేలియాయాతో టీ20 సిరీస్లు 17 ఏళ్లుగా అజయంగా నిలిచిన రికార్డును భారత్ పొడిగించింది.

DESK

WEATHER

తెలంగాణలో ఆకాశమేఘావృతమై ఉంటుందని ఉదయం రాత్రి పూట పొగ మనసు నెలకొటుందనీ వాతావరణ కేంద్రం తెలియజేసింది. గరిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు 31 డిగ్రీలు కనిష్ఠ ఉష్ణోగ్రతల 16 డిగ్రీల సెల్సియస్ మీద కులమోదు కావచ్చు తెలంగాణ వ్యాప్తంగా పొడి వాతావరణ నెలకొంటుందని కూడా వాతావరణ విభాగం తెలియచేస్తుంది.

DESK

విమాన ఆలస్యం:

ఢిల్లీ విమానాశ్రయంలో సాంకేతిక సమస్య కారణంగా  శంషాబాద్ నుంచి హనాయ్ కు బయల్దేరాల్సిన వియత్నాం ఫ్లైట్ 12 గంటల పాటు ఆలస్యం అయింది. దీంతో  రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో ప్రయాణికులు నిరసనకు చేపట్టారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి గత రాత్రి 11 గంటల 55 నిమిషాలకు బయలుదేరాల్సిన  ఈ విమానం.. ఆలస్యం కావడంతో 194 మంది ప్రయాణికులు ఆందోళన చెందారు. ఆలస్యానికి గల కారణాలను చెప్పాలని విమానాశ్రయ సిబ్బందితో ప్రయాణికులు వాగ్వివాదానికి దిగారు. కాగా, హైదరాబాద్ నుంచి హనయ్ కు వెళ్లాల్సిన విమానాన్ని ఎయిర్ లైన్స్   ఈ ఉదయం రద్దు చేసింది.

DESK